


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



శుక్రవారం 22 ఆగస్టు 2025 6 పేజీలు


### మహిళలు, యువతులకుఉద్యోగ, ఉపాధికి ఊతమందించేలా

# మెరుగైన శిక్షణ అందించాలి

## - మహిళా శిశు వికాస కేంద్రం నిర్వాహకులకు కలెక్టర్ హితవు



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మహిళలు, యువతులకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా నాణ్యమైన శిక్షణ అందించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆర్మూర్ మండలం పెర్కిట్ లో కొనసాగుతున్న మహిళా, శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం)లో కలెక్టర్ అధ్యక్షతన గురువారం సలహా సంఘ సమావేశం జరిగింది. ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, పనితీరు గురించి సమావేశంలో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ (ఎం.పి.హెచ్.డబ్ల్యు), టైలరింగ్, కమ్యూనిటీ హెల్త్ వర్కర్, బ్యూటీషియన్, కంప్యూటర్, ఐ.టీ సెక్టార్ తదితర కోర్సులలో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమాల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని కోర్సులలో పూర్తి స్థాయిలో సీట్లు భర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అనాధలు, ఒంటరి మహిళలు, స్వధర్ హెూం లలో ఉండే వారు, నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలు, యువతులకు ప్రవేశాలలో ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ చేంజ్ ఆఫ్ తెలంగాణా (డీ.ఈ.ఈ.టి) లో ఆన్లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. తద్వారా వివిధ పరిశ్రమలు, కార్పొరేట్ ఆసుపత్రులు, సంస్థలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు. టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి స్వయం ఉపాధి పొందేలా కుట్టు మిషన్ ల కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ, ప్రధాన మంత్రి రోజ్ గార్ యోజన వంటి పథకాల ద్వారా రుణ సదుపాయం పొందేలా తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు. (మిగతా 2లో)



# ఏసీబీకి చిక్కిన ఎంవిఐ

**సూర్య ఆర్మూర్**



ఆర్మూర్ ప్రాంతంలో ఎసిబి అధికారుల దాడులతో హల్చల్ అవుతోంది. ఈ మధ్యనే పంచాయతీరాజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి ఏసిబి అధికారులకు చిక్కారు. ఈ ఘటన మరువక ముందే ఆర్మూర్ ఎంవిఐ వివేకానంద రెడ్డి ఎసిబి అధికారులు వేసిన వలలో చిక్కుకున్నారు. దీంతో ఆర్మూర్ ప్రాంతంలో ఎసిబి అధికారుల దాడులతో చర్చనీయాంశంగా మారింది. మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో గురువారం ఏసీబీ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. బాధితుడు నుండి అందుకున్న ఫిర్యాదు మేరకు ఎసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. గత కొన్ని రోజులుగా ఎంవిఐ వివేకానంద రెడ్డి 25 వేల లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. కాక ఎంవిఐ లంచం డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎంవిఐతో పాటు అతని అసిస్టెంట్ తిరుపతిని సైతం ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం తరలిస్తున్నట్లు తెలిపారు.




## నేడు అన్ని గ్రామ పంచాయతీల్లో పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

22వ తేదీ శుక్రవారంనాడు జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలో పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు.గురువారం ఐడిఓసిలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 22వ తేదీ శుక్రవారం నాడు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనుల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, ఆయా గ్రామసభల్లో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడివోలు, ఎంపీలు, ఏపీవోలు, పిఆర్ ఇంజనీరింగ్ అధికారులు, కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలా చూడాలన్నారు.గ్రామ సభలో ఆయా గ్రామంలో చేపట్టిన గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, ఉద్యానవనాలు, సోక్ పిట్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, సెగ్రిగేషన్ షెడ్స్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, పశువుల కొట్టాలు,కోళ్ల షెడ్లు,తదితర పనుల వివరాలను ఆ పనులను చేపట్టడం వలన గ్రామంలోని ప్రజలకు కలిగిన ప్రయోజనాలను వివరించాలని, అలాగే ఉపాధి హామీ పథకంలో అత్యధిక రోజులు పనిచేసిన ఉపాధి హామీ కూలిని, అత్యధిక పని దినాలు పనిచేసిన దివ్యాంగ కూలిని, మల్టీపర్పస్ వర్కర్స్ సన్మానించాలని డిఆర్డిఓ సురేందర్‌ను ఆదేశించారు.

## మహిళా హత్య కేసును చేదించిన పోలీసులు

### -నిందితుడు అరెస్ట్,రిమాండ్
### -పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ

**సూర్య, లింగంపేట్**

లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన వడ్డే ఏరుగుదిండ్ల చిన్నక్క హత్య కేసును లింగంపేట్ పోలీసులు చేదించారు.మహిళను చీర కొంగుతో ఉరివేసి హత్య చేసిన నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు.ఈనెల 4 న అదృశ్యమైన చిన్నక్క హత్య చేయబడి ఈనెల 20 బుధవారం రోజున మండల కేంద్రంలోని రాంపల్లి శివారులో చిన్నక్క కుళ్లిపోయిన మృతి దేహం లభ్యమయిందన్నారు. మృతు రాలు తమ్ముడు మారుతి ఈనెల 5 న లింగంపేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఆయన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దర్యాప్తు బృందం రంగంలోకి దిగి విచారణ వేగవంతం చేశారని అన్నారు.సాంకేతిక ఆధారాలతో చిన్నక్కను హత్య చేసిన నిందితుడు పరుమల్ల తాండకు చెందిన పాత నేరస్థుడు బాదావత్ ప్రకాష్, అలియాస్ చిరంజీవిగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన ఒడ్డే చిన్నక్క పింఛన్ డబ్బులు తీసుకొని కల్లు దుకాణం కు వెళ్ళిందని అక్కడ చిన్నక్కకు బాదావత్ ప్రకాష్ పరిచయం ఏర్పడి ఆమెకు డబ్బులు ఆశ చూపి రామయపల్లి అడవి ప్రాంతానికి తీసుకువెళ్లాడు అక్కడ ఇద్దరికి గొడవ జరిగింది. (మిగతా 2లో)







## శోభాయాత్ర రూట్ మ్యాప్‌ను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారుడు

**సూర్య ఇందూర్**

గణపతుల శోభాయాత్ర రూట్ మ్యాప్ ను ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ గురువారం పరిశీలించారు. అనంతరం విద్యుత్ అధికారులు మున్సిపల్ అధికారులు పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆదేశించారు విద్యుత్ అధికారులను అప్రమత్తంగా ఉండాలని వినాయక ఉత్సవ ఊరేగింపులో అప్రమత్తంగా ఉండి విద్యుత్ తీగలను ఉత్సవ విగ్రహాలకు అంతరాయం కలగకుండా చూడాలన్నారు మరియు కేబుల్ వైర్లను తొలగించి రోడ్డు రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి గణేష్ శోభ యాత్రలో ఎలాంటి ఆటంకాలు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

## - దొంగతనాలకు పాల్పడిన నలుగురి అరెస్ట్ రిమాండ్ - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లాప్రతినిధి**




కామారెడ్డి జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులుమా యమాటలు చెప్పి చోరీలకు పాల్పడుతున్న నలుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ రాజేష్ చంద్ర వివరాలు వెల్లడించారు. ఫిబ్రవరి 26న భిక్కనూరులోని దత్తాత్రి వెదురు బొంగుల షాప్ లో ఉన్న ఊరే లక్ష్మి వద్దకు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి షాప్ పేరుపై నీకు లోన్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పారు. అనంతరం ఆమె ఒంటిపై ఉన్న మూడు తులాల బంగారు పూస్తెలతాడును దొంగిలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు పలు ఆధారాలు సేకరించారు. గురువారం టోల్ గేట్ వద్ద ఒకరిని, కామారెడ్డిలో ముగ్గురు అనుమాని తులను అదుపులోకి తీసుకుని విచారించగా.. చోరీ చేసిన విషయాన్ని ఒప్పుకున్నారు. మహారా ష్ట్ర నాందేడ్ జిల్లా ముథ్కేడ్‌కు చెందిన ఆఫ్తాబ్ అహ్మద్ షేక్, ఉమ్రికి చెందిన ఫహీమాబేగం, నాగపూర్ సిటీకి చెందిన కబీరుద్దీన్, అబ్దుల్ రహ్మాన్ షేక్, నాగపూర్?కు చెందిన దీపక్ కిసాన్ సాలుంకేలను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి 3 తులాల పుస్తెల తాడు, రెండు కార్లు, ఒక బైక్, మొబైళ్లను స్వాధీన పరుచుకున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చోరీలు..వీరిపై ఏడాది జనవరి నుండి ఆదిలాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాలో చోరీలకు సంబంధించి 8 నేరాలను ఒప్పుకున్నట్టు ఎస్పీ తెలిపారు. ప్రధాన నిందితుడు ఆఫ్తాబ్ అహ్మద్ షేక్ గతంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలో దాదాపు 60 వరకు దొంగతనాలు, అటెన్షన్ డైవర్షన్ దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చాడని తెలిపారు. ఇతని గురించి ఆదిలాబాద్, నిర్మల్, హైదరాబాద్, సిద్దిపేట జిల్లాలకు సంబంధించిన పోలీసులు గాలింపు చేపట్టినా చిక్కలేదన్నారు. కేసు ఛేదించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, కామారెడ్డి సబ్‌డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, భిక్కనూరు సీఐ సంపత్, ఎస్సై ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.టీ.ఐ/ఏటీసీ కేంద్రాలలో ప్రవేశాల పెంపునకు కృషి చేయాలి

## - అదనపు కలెక్టర్ అంకిత్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లాలోని ప్రభుత్వ ఐ.టీ.ఐలు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో యువతీ, యువ కులు ప్రవేశాలు పొంది, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ లో గురువారం ఐ.టీ.ఐ కళాశాల ప్రిన్సిపాల్స్ తో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఐటీఐలు, ఏటీసీ కేంద్రాలలో ప్రవేశాల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఖాళీ సీట్ల భర్తీ కోసం ఈ నెల 28వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు కొనసాగుతున్నందున జిల్లాలోని అన్ని ఐ.టీ.ఐలలో నిరుద్యోగ యువత వివిధ కోర్సులలో ప్రవేశాలు తీసుకుని శిక్షణ పొందేలా చొరవ చూపాలని డీఆర్డీఓ సాయా గౌడ్, డీఐఈఓ రవికుమార్ లకు సూచించారు. ఐటిఐ ట్రేడ్స్ తో పాటు ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ లో నైపుణ్య ఆధారిత కోర్సులలో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని, ఆయా కోర్సుల ద్వారా యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎక్కువ సంఖ్యలో విద్యార్థిని, విద్యా ర్థులు, నిరుద్యోగ యువతీ, యువకులు ఐటిఐ, ఏటీసీ కోర్సులలో చేరేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. గ్రామగ్రామాన ఏటీసీ కేంద్రాల గురించి తెలియజేస్తూ, ఈ నెల 28వ తేదీ లోపు అర్హులైన వారు స్పాట్ అడ్మిషన్లు పొందేలా ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. 10వ తరగతి ఉతీర్ణత కల్గిన అభ్యర్థులు నేరుగా ఐ.టి.ఐ కేంద్రాలకు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరై, ఆయా కోర్సులలో శిక్షణ కోసం ప్రవేశాలు పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా స్పాట్ అడ్మిషన్లకు సంబంధించి రూపొందించిన గోడప్రతులను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ జి.యాదగిరి, బోధన్ ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ కె.శాంతారాం, కమ్మర్పల్లి ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ ఎం.కోటిరెడ్డి, భీంగల్ ఐ.టి.ఐ సీనియర్ అసిస్టెంట్ టి.దామోదర్ చారి, ఏ.టీ.ఓ సిహెచ్.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు విరివిరిగా రుణాలు

- సెర్ప్, మెప్మా ద్వారా రూ. 50.95 కోట్ల రుణాలు మంజూరు
- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జిల్లాలో లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టి సొంతింటి కలను సాకారం చేసుకునేలా ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే గృహ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులైన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు జిల్లా గ్రామాభివృద్ధి సంస్థ, మెప్మా ద్వారా విరివిరిగా రుణాలు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు 4348 మంది లబ్దిదారులకు రూ. 50.95 కోట్ల రుణాలు మంజూరు చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 3916 మంది లబ్దిదారులకు రూ. 46.59 కోట్లు, మెప్మా ద్వారా 432 మందికి రూ. 4.36 కోట్లు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల కోసం మంజూరు చేశామని తెలిపారు. అర్హులైన ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు సెర్ప్, మెప్మా ద్వారా మరింత విరివిగా రుణాలు అందించడం జరుగుతుందని, లబ్దిదా రులు అందరూ వెంటనే ఇంటి నిర్మాణ పనులను చేపట్టి, త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి హితవు పలికారు.

# జిల్లాలో మత్తు మాదకద్రవ్యాల వినియోగంపై పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులతో జిల్లాలో.మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మానవులను మానసికంగా పశువుల స్థాయికి తీసుకువెళ్తాయని, మత్తు పదార్థాలకు బానిస వ్యక్తులు సమాజంలో అరాచకాలను సృష్టిస్తారని అన్నారు. జిల్లాలో ఏ స్థాయిలో కూడా మత్తు పదార్థాలకు యువత అలవాటు పడకుండా అన్ని పాఠశాలలు, ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన యాంటీ డ్రగ్ కమిటీలు విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ఫలితాలను వివరించాలని అన్నారు. అలాగే పోలీస్ ఎక్సైజ్ తదితర శాఖలో అప్రమత్తంగా ఉండి జిల్లాలో ఎలాంటి నిషేధిత మత్తు పదార్థాలు సరఫరా కాకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మద్యానికి బానిసైన వ్యక్తులను గుర్తించి కౌన్సిలింగ్ చేసి సాధారణ స్థితికి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా అన్ని స్థాయిల విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, విద్యాశాఖ మరియు ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ వారు మరింత ఎక్కువగా మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రచారం నిర్వహించాలని సూచించారుఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంతరావు, డిడబ్ల్యుఓ ప్రమీల, డీఈవో రాజు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జిల్లా బాలల సంరక్షణ అధికారి, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మహిళా హత్య కేసును చేదించిన పోలీసులు

(మొదటి పేజి తరువాయి)

గొడవలో చిన్నక్కను చేతులతో కొడుతూ కాళ్లతో తన్నుతు ఆమె చీర కొంగు తోనే ఉరివేసి హత్య చేసినట్లు విచారణలో నిందితుడు ఒప్పుకున్నట్లు ఎస్పీ తెలిపారు.నిందితుడు ప్రకాష్ గతంలో మహిళ అదృశ్యం కేసులో జైలుకు వెళ్లి వచ్చాడని పేర్కొన్నారు.హత్య కేసును చేదించడంలో కృషిచేసిన ఎల్లారెడ్డి సిఐ రాజిరెడ్డి, లింగంపేట ఎస్సై దీపక్ కుమార్, క్రైమ్ టీం పిసి సంపత్,లీక్య నాయక్, అనిల్,శివ,రాజులు,ప్రకాష్ పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# మహిళలు, యువతులకుఉద్యోగ, ఉపాధికి ఊతమందించేలా మెరుగైన శిక్షణ అందించాలి

(మొదటి పేజి తరువాయి)



పెర్కిట్‌లోని మహిళా, శిశు వికాస కేంద్రం భవనంతో పాటు, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో కొనసాగుతున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవన మరమ్మతు పనులు చేపట్టేందుకు సమావేశంలో ఆమోదం తెలిపారు. పనులు నాణ్యతతో చేపట్టి సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 63 వ నెంబర్ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న మహిళా ప్రాంగణం స్థలాన్ని స్వయం సహాయక మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం అద్దె ప్రాతిపదికన అందించే ప్రతిపాదనలపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ప్రాంగణానికి వచ్చే ప్రధాన రహదారిలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించాలని, ప్రాంగణం పరిసరాలలోని పిచ్చి మొక్కలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజును ఆదేశించారు. సమావేశం అనంతరం కలెక్టర్ తరగతి గదులను సందర్శించి, వివిధ కోర్సులలో శిక్షణ పొందుతున్న వారికి పలు సూచనలు చేశారు. శిక్షణ పొందడమే కాకుండా, మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి అవగాహన ఏర్పరచుకోవాలని సూచించారు. సమావేశంలో మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ ఇందిర, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సురేష్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగురావు, బీ.సీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# దోమల బెడదను నివారించండి పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించండి

## - జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వర్షాల ప్రభావంతో నీరు నిల్వ ఉండి అధికంగా దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బం దీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారు లను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలను జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు కురిసిన అనంతరం వాన నీరు నిలిచి ఉండి ఆ నీటిలో దోమలు గుడ్డు పెట్టి దోమలు అధికంగా వృద్ధి చెందాయని అధికారులు జిల్లా వ్యాప్తంగా గ్రామాలు పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు మరింత పకడ్బందీగా నిర్వహించి ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, డ్రైనేజీలు శుభ్రం చేయాలని, డ్రై డే రెగ్యులర్ గా నిర్వహించాలని అన్నారు. మరొకసారి జిల్లాలో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున మున్సిపాలిటీలో ఎక్కడ కూడా డ్రైనేజీలు బ్లాక్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వనమహోత్సవం కార్యక్రమం ద్వారా కామారెడ్డి మున్సిపాలిటీకి నిర్దేశించిన రెండు లక్షల మొక్కలను ఈ నెల చివరిలోగా నాటి జియో ట్యాగింగ్ చేసి ఆన్లైన్లో వివరాలను పొందుపర చాలని, కలెక్టరేట్ ఆవరణలో మియావకి పద్ధతిలో మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని, వర్షాలలో దెబ్బతిన్న పట్టణంలోని రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ని ఆదేశించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని యువతకు ఉపాధి అవకాశాలు

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు. గురువారం పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాటిపాముల విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో 50 మంది బిఆర్ఎస్, బీఎస్పీ పార్టీల నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున



యువత ఆకర్షితులై పార్టీలో చేరేందుకు సుముఖంగా ఉన్నట్లు, పార్టీలో చేరిన వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత స్థానం కల్పిస్తామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్మాల రామచంద్రం, మాజీ ఎంపీటీసీ ఉప్పల బాబు, సొసైటీ డైరెక్టర్ సాజిద్, పార్టీ ప్రధాన కార్యదర్శి కోటాను స్వామి పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక సేవలో కాంగ్రెస్ యువ నాయకుడు ఎండి గౌస్ పాషా

**సూర్య బాన్సువాడ రూరల్.**

ప్రజలకు చేరువవుతూ,వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ యువ నాయకుడు ఎండి గౌస్ పాషా సామాజిక సేవలో ముందుకు సాగుతున్నారు.రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ సూచన లు,సలహాలతో ఆయన పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.పట్టణంలోని 13వ వార్డులో గౌస్ పాషా పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలపై దృష్టి సారించారు.ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేస్తూ పచ్చదనం పెంపొం దించేందుకు కృషిచేస్తున్నారు.అదే సమయంలో క్లీన్ అండ్ గ్రీన్ పేరుతో కాలనీ వీధులను శుభ్రంగా ఉంచే కార్యక్రమాలను నిర్వహి స్తున్నారు.ప్రజల సమస్యలను పట్టించుకుంటూ వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు అందించేందు కుసహకరిస్తున్నారు. రేషన్ కార్డులు రాక ఇబ్బందులు పడుతున్నఅర్హులైనకుటుంబాలకు అధికారుల ద్వారా రేషన్ కార్డులు అందేలా కృషిచేస్తున్నారు.ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఎల్లయ్య చెరువు చెత్తతో నిండిపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. చెరువు నుంచి దుర్వాసన వెదజల్లడంతో సమస్య మరింత ఎక్కువైంది.ఈ అంశంపై స్పందించిన గౌస్ పాషా, గురువారం చెరువు కట్టను శుభ్రం చేయించేలా చర్యలుతీసుకున్నారు.ఎండి గౌస్ పాషా చేపడుతున్న కార్యక్రమాలను స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.ప్రజా సమస్యలు ఎక్కడున్నా వెంటనే స్పందించి పరిష్కారం చూపుతున్నారు. కాలనీల్లో పచ్చదనం పెంచి పరిశుభ్రత కోసం కృషి చేస్తున్నా రు. గౌస్ పాషా అందరికీ దగ్గర అవుతున్నాడని కాలనీవాసులు పేర్కొన్నారు. ప్రజాయోపకార పనులను ధ్యేయంగా మలుచు కుని,సమాజానికి సేవ చేయడమే తన లక్ష్యమని గౌస్ పాషా తెలిపారు.

## జాతీయస్థాయి పోటీలకు జిల్లా పరిషత్ విద్యార్థుల ఎంపిక

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జాతీయస్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం రాష్ట్రస్థాయిలో జరిగిన అండర్ 17 బాలుర విభాగంలో పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అంతోష్, సుశాంత్, అండర్ 15 బాలుర విభాగంలో 8వ తరగతి చదువుతున్న మహేష్, రామ్ చరణ్ లు ఉత్తమ ప్రతిభ కన బరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యార్థులు ఉన్నారు

## జెమ్మి చెట్టు గద్దెకు భూమి పూజ

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ ముదక్ పల్లి లో దసరా వేడుకకు ప్రత్యేకంగా పూజించే జంబి చెట్టుకు గద్దె నిర్మించడానికి ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి భూమి పూజ చేసారు. వీడీసీ అధ్యక్షుడు ఎర్ర సాయిలు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఈదుల్ల సాయిలు, సొసైటీ వైస్ ఛైర్మెన్ రాజకిషన్, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు మందుల పంపిణీ

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలోని పది ప్రభుత్వ పాఠశాలకు శ్రీ కృష్ణ పౌండేషన్ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స మందుల పెట్టెను అంద జేశారు. పౌండేషన్ సభ్యులు బాల కృష్ణ, సురేష్, నరోత్తమ్, ప్రాథనోపాధ్యాయుడు కొట్టురు దేవదాస్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## రాచూర్ లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్**




మద్నూర్ మండలంలోని రాచూర్ గ్రామంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గురువారం మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయించారు. గ్రామంలో. ప్రజలు అనారోగ్యంతో బాధపడుతు న్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తక్షణమే స్పందించి రాచూర్ గ్రామానికి వెళ్లి గ్రామంలో పర్యటించి ప్రజల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని, వెంటనే వైద్య అధికారులకు ఫోన్ చేసి పరిస్థితి వివరిం చారు.వైద్యుల బృందాన్ని గ్రామానికి పిలిపించి మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు.వైద్యుల బృందం అనారోగ్యానికి గురైన వారికి పరీక్షలు చేసి, వైద్యం అందించి, మెడిసిన్ ఇస్తున్నారు.వైద్యుల సూచన మేరకు కొంతమంది పేషంట్స్ ను మద్నూర్ మండల కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ కు పంపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైలారం రాజరాజేశ్వరి గుడి వద్ద అన్నదాన కార్యక్రమం

**సూర్య నసురుల్లాబాద్**



బాన్సువాడ నియోజకవర్గం, నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలో రాజరాజేశ్వరి గుడి వద్ద గ్రామ యువకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కర్ణం భాస్కర్, గొండ్ల శంకర్ (జగన్), కనుకుట్ల శ్రీనివాస్, పెర్కా సాయికృష్ణ, లక్ష్మన్ యాదవ్, వడ్ల పవన్, దార గంగారాం, దార నరేష్, పెర్కా కృష్ణ, సాగర్ గౌడ్, అయినాల శివ, అయినాల గంగా ధర్, దడిగే భూమయ్య, ఆనంద్ గౌడ్, దార పోశెట్టి, నిఖిల్ గౌడ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమా న్ని విజయవంతంచేశారు.దేవాలయ ప్రాంగణంలో భక్తులకు భోజనం వడ్డించగా, గ్రామ యువకుల సేవా తపనను గ్రామ పెద్దలు అభినందించారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు బెల్టుల పంపిణీ

**సూర్య వేల్పూర్**




పడగల్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వ ర్యంలో ఉచితంగా 150 మంది విద్యార్థులకుఐడి కార్డులను బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు జక్కుల రాధాకృష్ణ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు ఎంతో ముందంజలో ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాలు ప్రైవేట్ పాఠశాలలో ఉండవని ఇది గమనించిన తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యార్థులను ఉన్నత స్థాయిలో చూసుకోవచ్చని అన్నారు. విద్యార్థులకు పంపిణీ చేసిన రోటరీ క్లబ్ వారికి పాఠశాల ఉపాధ్యాయులు సరోజిని కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్బు సభ్యులు ఉపాధ్యాయులు జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి టౌన్**



ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానము కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వీక్లీ మార్కెట్లో గురువారం ఎక్స్ టీటీడీ బోర్డు మెంబర్, ఈ సి మెంబెర్ మురం శెట్టి రాములు గుప్తా ఆదేశాల మేరకు గోమాతకు సేవ చేస్తే భూమాత రక్షిస్తుందనే ఉద్దేశంతో పశువుల సంతలో మూగజీవాల రైతన్నలకు ముక్కంటి అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నప్రసాద నిర్వాహకులు చింతగాడి శ్రీనివాస్ గుప్తా( బొమ్మరిల్లు) ఫౌండేషన్ సభ్యుడు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో గంజి సతీష్, ఆదిమూలం శశిధర్, బొమ్మరిల్లు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తెరుచుకున్న మసాని చెరువు గేట్లు

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలోని న్యాలికల్ గ్రామములోగల మసాని చెరువు ఆటోమేటిక్ గేట్లు తెరచుకున్నాయి. మసాని చెరువు అలుగు వద్ద అప్పట్లో ఆటోమేటిక్ గేట్లను ఏర్పాటు చేసారు. వరద అధికమై నీరు గేట్లను తాకగానే వాటాంతట అవే తెరచుకుంటాయి. ఈ దృశ్యాన్ని చూడటానికి శివారు వసూలు తరలివచ్చారు.

## క్రీడా మైదానాన్ని శుభ్రం చేయాలని వినతి

**సూర్య- బిక్కనూర్**




మండల కేంద్రంలోని స్థానిక క్రీడా మైదానాన్ని శుభ్రం చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీజీవీపి ఆధ్వర్యంలో గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యనిర్వాహణ అధికారి మహేష్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీజీవిపి మండల అధ్యక్షుడు భరత్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు క్రీడా మైదానంలో పెద్ద ఎత్తున పిచ్చి మొక్కలు గడ్డి మొలచి క్రీడాకారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే క్రీడా ప్రాంగణాన్ని సిబ్బందిచే శుభ్రం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీవీపి సభ్యులు విజయ్, కార్తీక్, రంజిత్, కైఫ్ తదితరులు ఉన్నారు.

## ఇందూరు ప్రైమరీ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య బోధన్**



బోధన్ ఇందుర్ ప్రైమరి స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. విద్యార్థినులు గోపికల వేష ధారణతో అందరిని ఆకట్టుకున్నారు. కృష్ణుని పాటలకు బాలికలు ప్రాగణంలో చేసిన నృత్యాలు వీక్షించిన తల్లిదండ్రులు మంత్రముగ్ధులయ్యారు. ఇందుర్ ప్రైమరీ స్కూల్ టీచర్లు వేసిన బృందావనం, కృష్ణుని విగ్రహం, కారాగారం ఇతర సెట్టింగులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.. ప్రిన్సిపాల్ సుధారాణి కృష్ణుని ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులకు ఉన్నత విలువలను నేర్పారు. ముఖ్య అతిథిగా ట్రాస్మా జిల్లా అధ్యక్షులు, ఇందుర్ విద్యాసంస్థల అధినేత కొడాలి కిషోర్ విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.

## వేల్పూర్ మండల గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్యవేల్పూర్**




వేల్పూర్ మండల కేంద్రంలోని గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా లగ్గాల నర్సా గౌడ్, ఉపాధ్యక్షుడిగా అబ్బగోని డాక్టర్ ప్రతాప్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పడాల రాజేశ్వర్ గౌడ్, కోశాధికారిగా బొంబాయి నర్సా గౌడ్, రైటర్ గా నాయిని ఆదిత్య గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పల్లె మల్లా గౌడ్, నాయిని దేవేందర్ గౌడ్ తెలిపారు.నూతన అధ్యక్షుడు లగ్గాల నర్సా గౌడ్, మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గౌడ్ సంఘం అధ్యక్షుడు ఎన్నుకున్నందుకు నూతన కార్యవర్గం తరపున ప్రతి సభ్యుడికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోపల్లె మల్లా గౌడ్, నాయిని దేవేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గోపి గౌడ్, శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతు మహాసభలను విజయవంతం చేయండి

సూర్య వేల్పూర్

ఆగస్టు 25 26 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో, అఖిల భారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలనివేల్పూర్ మండల కేంద్రంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ అఖిలభారత ఐక్య రైతు సంఘం నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా నాయకులు,యు.రాజన్న ఈ.రమేష్ లు, వేల్పూర్ మండల కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందురైతులకు సన్న వడ్ల ఇస్తామన్న 500రూపాయలు బోనస్ తక్షణమే చెల్లించాలని, వానకాలం ఖరీఫ్ కు రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు పురుగు మందులు సబ్సిడీతో విరివిగా అందించాలని బ్లాక్ మార్కెట్ లో విక్రయిస్తున్న నకిలీ మందులను ఓ వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. రుణమాఫీ రైతు భరోసా ఏకకాలంలో అందరికీ అందించాలని ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము ఈ ఖరీఫ్లో రైతులకు ప్రకటించిన మద్దతు ధరలు బాగా తక్కువ ఉన్నాయనీ పంట ఖర్చులు ప్రకటించిన ఎంఎస్పీ మధ్య ఉన్న లోటును రాష్ట్ర ప్రభుత్వం బోనాస్ రూపంలో అన్ని పంటలకు అందించే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటలు గిట్టుబాటు ధరలపై Co2 స్వామినాథన్ సిఫార్సులను కై ఎమ్మెస్ పి చట్టం చేయాలని డిమాండ్ చేశారు.రైతాంగ సమస్యల కోసం నిరంతరం రైతు సంఘం పోరాటం చేస్తుందన్నారు అందులో భాగంగా రాష్ట్ర మహాసభలు మహబూబ్నగర్ పట్టణ కేంద్రంలో ఆగస్టు 25, 26 రోజుల్లో జరగనున్నాయన్నారు. ఇట్టి మహాసభలకు ఆహ్వాన సంగం అధ్యక్షులు టీ.దామోదర్ రావు, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ, రాష్ట్ర కార్యదర్శి పి. రంగారావు రాష్ట్ర అధ్యక్షులు కెచ్చల రంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శివి.ప్రభాకర్ మాజీ ఎమ్మెల్యే గుమ్మడినర్సయ్య, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్,పాల్గొంటారన్నారు. 25న ర్యాలీ బహిరంగ సభలకు రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆర్మూర్ మండల నాయకులు, ఏ.లింబన్న, ఎండి.నజీర్, ప్రేమ్ ఆనంద్, మహమూద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

సూర్య వేల్పూర్




రాబోయే స్థానిక ఎన్నిక లను దృష్టిలో ఉంచుకొని వేల్పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు స్థానిక ఎన్నికలపై పలు సూచనలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ, భూభారతి, ఉచిత కరెంటు, తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించి కాంగ్రెస్ పార్టీకి ఓటును వేయాలని తెలియ చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో వేల్పూర్ మండల అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట పరిహారం అందించాలి

సూర్య పెద్ద కొడప్గల్

పెద్దకొడప్గల్ మండలంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా మునిగిన పంటకు నష్టం పరిహారం చెల్లించాలని భాజపా



ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ప్రభుత్వం నుండి ఎకరానికి ముప్పై ఐదు వేల నుండి నలభై ఐదు వేల వరకు ఇప్పించాలని మరియు రాష్ట్రం తరఫున కట్టవలసిన ఫసల్ భీమా యోజన పథకం ప్రీమియం చెల్లించాలని డిమాండ్ చేశారు.రైతులు పండించిన సన్న వడ్ల కు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం 3 నెలలు గడుస్తున్న బోనస్ వెయ్యడం లేదనీ వెంటనే చెల్లించాలని కోరారు. వ్యవసాయ కూలీలకు ఏటా 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెద్దకొడప్గల్ మండలం లో అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు డ్రైనేజ్,రోడ్లు,నీటి సమస్యలు తీర్చాలన్నారు గ్రామ పంచాయతీ నిధులు రాక గ్రామ అభివృద్ధి కుంటు పడిపోతుందందని అన్నారు ఇట్టి కార్యక్రమం లో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మల్లయల సుభాష్ .మరియు సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిల్ మెంబర్ కృష్ణపంతులు మాజీ అధ్యక్షులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 11 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

సూర్య రెంజల్

పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి పేకాట రాయుళ్ల అరెస్టు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే మండలంలోని కందకుర్తి శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు స్థావరంపై దాడి చేయగా 11 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 3220 రూపాయల నగదు తో పాటు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరందరూ కందకుర్తి గ్రామానికి చెందిన వారిగా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## డాక్టరేట్ పట్టాపొందినఉపాధ్యాయులకు సన్మానం

సూర్య పెద్ద కొడప్గల్



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయులు బి నాగనాథ్ మరియు వడ్లం ఉన్నత పాఠశాలకు చెందిన పి కృష్ణ స్వామి తెలుగు ఉపాధ్యాయులు PhD పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా ఇరువురికి మండల పి ఆర్ టీ యు పక్షాన సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఏం ఈ ఓ మాట్లాడుతూ వీరు అందరికీ స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రవీణ్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కమల, ఉపాధ్యాయులు కిషోర్ కుమార్, లాక్య, నవీన్ కుమార్, సుదర్శన్ రెడ్డి, రాజు సిఆర్పిలు గోపాల్ సింగ్ మరియు రాములు పాల్గొన్నారు.

## అంగడి బజారులో వసతులు కల్పించాలి

సూర్య- నవీపేట్



లక్షల ఆదాయాన్ని సమకూ ర్చే అంగడి బజారులో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల అంగడి బజారును పరిశీలించి. సిపిఎం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. మొరం వేయడం వల్ల అంగడికి వచ్చే మహిళలకు, వృద్ధులకు వర్షం పడితే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 70 లక్షల ఆదాయాన్ని సమకూర్చే అంగడి బజారులో సీసీ తో పాటు ఫ్లాట్ ఫారం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని అన్నారు. రాష్ట్రంలో రైతులకు యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12 వేలు, మహిళలకు 2 వేల 5 వందలు హామీలు ఇచ్చిన ప్రభుత్వం అమలు చేయడం లేదని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనల కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్, దేవేందర్ సింగ్, వసంత్, మహబూబ్, సావిత్రి, సిఐటియు మండల అధ్యక్షులు మేకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చెక్కు అందజేత

సూర్య నస్రుల్లాబాద్



నస్రుల్లాబాద్ మండలం,నాచుపల్లి గ్రామానికి చెందిన సాయి కుమార్ (s/o సాయిలు) ఆర్బిఐ డీఈఏ ఫండ్ సహకారంతో SST,CFL బాన్సువాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొని, పీఎంఎస్బీవై (PMSBY), జేజేబీవై (JJBY) ఇన్సూరెన్స్ చేసుకున్నారు. అనంతరం ఆయన దురదృష్టవశాత్తు ఒక ప్రమాదానికి గురై పాక్షిక అంగవైకల్యం పాలయ్యారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ దుర్కి బ్రాంచ్ మేనేజర్ సందీప్ చేతుల మీదుగా రూ.1,00,000, విలువైన చెక్కును సాయి కుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో దుర్కి బ్రాంచ్ బ్యాంకు సిబ్బందితో పాటు సీఎఫ్ఎల్ కౌన్సిలర్స్ బాలకృష్ణ, పర్వయ్య, అనుదీప్ పాల్గొన్నారు. ఇలాంటి మేలైన అవగాహన కార్యక్ర మాలను నిర్వహిస్తున్న SST డైరెక్టర్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అత్యవసర పనులను వేగవంతంగా చేయాలి

### - బోధన్ మునిసిపల్ కార్యాలయం ముందు ధర్నా

సూర్య బోధన్




స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయకపోవడంతో పట్టణాలు గ్రామాలలోని డ్రైనేజీలు మురికి కాలువలు శుభ్రం చేయనందున చెత్తతో నిండి ఆశుభ్రంగా ఉండడంతో దోమలు ఈగల వల్ల డెంగ్యూ, మలేరియా విష జ్వరాలు సోకి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సీ పీ ఐ (ఎం- ఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కొందరు చనిపోయిన ఘటనలు చోటు చేసుకున్నాయని ఈ సమస్యల పట్ల ప్రభుత్వము, అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు నిధులను వెంటనే మంజూరు చేసి ప్రజలను అనారోగ్యాల నుండి కాపాడాలని అన్నారు. పారిశుధ్యం వంటి అత్యవసర పనులను వేగవంతముగా చేయాలంటూ ఆగస్టు 21న ఎండిఓ, జిహెచ్ఎంసి, జిఎంసి, కార్పొరేషన్, మున్సిపల్ ధర్నాలు చేయాలని అధికారులకు వినతి పత్రాలను అందజేయాలని సీ పీ ఐ (ఎం- ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బోధన్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి, కమిషనర్ను కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

## ప్రతి పాఠశాలలో లైబ్రరీ పిరియడ్ నిర్వహించాలి

సూర్య- బిక్కనూర్



ప్రతి ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయ పీరియడ్ ను తప్పనిసరిగా నిర్వహించాలని, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్ చెప్పారు. గురువారం మండలంలోని సిద్ధిరామేశ్వర్ నగర్ తోపాటు మండల కేంద్రంలోని పలు ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తకాలు ఇస్తూ పఠన సామర్థ్యాలను పెంపొందించాలన్నారు. అనంతరం విద్యార్థుల ప్రగతి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

## మద్యం మత్తులో ఆత్మహత్య

సూర్య పెద్ద కొడప్గల్



మద్యం మత్తులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తడకంటి గణేష్ అలియాస్ గుడాల గణేష్ (30) అనే వ్యక్తి బుధవారం రాత్రి కాస్లాబాద్ గ్రామంలో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతను కాస్లాబాద్ గ్రామం నుండి హజ్గుల్ గ్రామానికి ఇల్లరికం వెళ్ళాడని, గత 15 రోజుల క్రితం కాస్లాబాద్ గ్రామానికి వచ్చాడని ఈ మధ్య మద్యానికి బానిస అయ్యాడని మద్యం మత్తులో రాత్రి ఉరి వేసుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారితో సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

**- ఖలీల్ వాడి లో ట్రాఫిక్ , రాంగ్ పార్కింగ్, సెల్లార్ పార్కింగ్ చర్చ - భవిష్యత్తులో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో పార్కింగ్**

**- త్వరలో సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు - నేటి నుంచి కలీల్ వాడిలో వన్ వే ఏర్పాటు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పోలీస్ కమాండ్ కంట్రోల్ హాల్ యందు " సమీక్ష సమావేశం " నిర్వహించగా ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిష నర్ పి. సాయి చైతన్య పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో కలీల్ వాడి యందు ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతున్న సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మరియు వాహనాదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో భాగముగా ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇందులో ప్రధానంగా ట్రాఫిక్ , రాంగ్ పార్కింగ్, సెల్లార్ పార్కింగ్ మొదలగు విషయాల గురించి క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. ప్రతి హాస్పటల్ సంబంధించిన వారు వారి పరిధిలో ఉన్నటువంటి మెడికల్స్ ,



పార్కింగ్ స్థలాలు , ఫుట్పాతులు , ఎంక్రోచ్మెంట్లు ( ఆక్రమణలు ) మరియు అంబులెన్స్ గురించి సంబంధిత డాక్టర్ల సూచనలు మరియు సలహాల మేరకు విని , భవిష్యత్తులో వాటి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం క్షుణ్ణంగా తెలియజేశారు. జిల్లాలోని అన్ని శాఖలను సమన్వయం పరుచుకుంటూ సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కౌన్సిల్ భవిష్యత్తులో అన్ని రకాల సమస్యలపై తక్షణ పర్యవేక్షణ చేసి వాటి నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో రాజీవ్ గాంధీ ఆడిటోరియం పేడ్ పార్కింగ్ గా ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో 24 గంటల వరకు కారుకు 50 రూపాయలు , ఆటోకు 30 రూపాయలు , ద్విచక్ర వాహనానికి 20 రూపాయలు విధించడం జరుగుతుందని ఇట్టి సౌకర్యాన్ని హాస్పిటల్స్ కు వచ్చేటటువంటి పేషెంట్లు మరియు వారి బంధువులు కు తెలియజేయాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ మెడికల్ గైడ్లెన్స్ తూ . చా తప్పనిసరిగా పాటించాలని ఇట్టి సూచనలు ఎవరైనా పాటించని యెడల వారిపై ప్రభుత్వపరంగా గల జరిమానాలు లైసెన్సుల రద్దు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ ( అడ్మిన్ ) బస్వా రెడ్డి , డిఎం అండ్ హెచ్ ఓ రాజశ్రీ , అదనపు మునిసిపల్ కమిషనర్ రవి , ఐఎంఏ ప్రెసిడెంట్ అజ్జ శ్రీనివాస్ , నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ఐఎంఏ సంబంధించిన డాక్టర్లు పాల్గొనడం జరిగింది.

## సాంకేతిక ఆధారాలతో మహిళ హత్య కేసు ఛేదన

**- నిందితుడు అరెస్ట్, రిమాండ్ కు తరలింపు -జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తేది 04.08.2025 ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో మృతురాలు అయిన ఒడ్డె ఎరుగుదిండ్ల చిన్నక్క (41 ) లింగంపేట్ మండలంలోని మట్ట కిందిపల్లి గ్రామంలో తన ఇంటి వద్ద నుండి పించన్ డబ్బులకు తీసుకోవడానికి బయటికి వెళ్ళి రాత్రి అయిన ఇంటికి రాకపోయేసరికి మరునాడు అనగా తేది:05.08.2025 నాడు లింగంపేట్ PS నందు తన తమ్ముడు మారుతీ ఫిర్యాదు చేయగా Cr.No.122 /2025 U/h మహిళా మిస్సింగ్ కేసు నమోదు అయినది. ఈ కేసును ఛేదించుటకు జిల్లా ఎస్పి రాజేశ్ చంద్ర ఉత్తర్వుల మేరకు, ఎల్లారెడ్డి DSP, S. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి, దర్యాప్తు వేగవంతం చేయబడింది. దర్యాప్తులో బాగంగా నిందితుడు అయిన బాదావత్ ప్రకాష్ ఎలియాస్ చిరంజీవి (31) లంబాడ కులానికి చెందిన వ్యవసాయ కూలీగా చేస్తూ జీవనం సాగించేవాడు అతను లింగంపేట్ మండలంలోని పరమల తండా కు చెందిన నిందితుడు మృతురాలిని




లింగంపేట్ కల్లు కాంపౌండ్ దగ్గర కలిసి ఆమెతో చనువుగా ఉండి ఆమెకు డబ్బుల ఆశ చూయించి తన వెంట రామయాపల్లి ఫారెస్ట్ ఏరియా లో తిసుకువేల్లినాడు. అక్కడ ఇద్దరి మద్య గొడవ జరిగి అప్పుడు నిందితుడు ఆమెను విపరీతంగా చేతులతో కాళ్ళతో కొట్టి మృతురాలి చీర కొంగుతో మెడ కు గట్టిగా ఉరి బిగించి చంపేశాడు. తర్వాత మృతురాలి ఫోన్ నిందితుడు తీసుకోని పారిపొయినాడు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మరియు పాత నేరస్తుల కదలికలను గమనించి, చాకచక్యంగా వ్యవహరించి లింగంపేట్ పోలీసులు నిందితుడుని పట్టుకొని విచారించగా తాను చేసిన నేరమును అంగీకరించాడు. నిందితుడి వద్ద నుండి మృతురాలి ఫోన్ స్వాదినం చేసుకోవడం జరిగింది. గతంలో తేది:18.11.2021 రోజున 435 2021 మహిళా మిస్సింగ్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా 302,379 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దేవునిపల్లి పోలీస్ స్టేషన్ లో నిందితున్ని రిమాండ్ నిమిత్తం జైలుకు పంపించడం జరిగింది . ఈ కేసు ప్రస్తుతం విచారణలో ఉంది. ఇట్టి కేసు ప్రస్తుతం నేర విచారణలో ఉన్నది. ఈ కేసును సమర్ధవంతంగా ఛేదించడంలో కృషి చేసిన ఎల్లారెడ్డి సీఐ, డి. రాజా రెడ్డి, లింగంపేట్ ఎస్సై P. దీపక్ కుమార్ మరియు క్రైం టీం సంపత్, లిక్యా నాయక్, అనిల్, శివ, రాజులు, ప్రకాష్ సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అభినందించారు . సంఘర్షణలకు తావు లేకుండా, చట్టబద్ధంగా న్యాయం జరగడం కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి లింగంపేట ఎస్సై దీపక్ కుమార్ సంపత్ లిక్కియ నాయక్ అనిల్ శివ రాజు ప్రకాష్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ యం.రాజేశ్ చంద్ర..

**సూర్య కామారెడ్డి జిల్లాప్రతినిధి**

నేరానికి సంబంధించి సంఘటన స్థలంలోని సాక్ష్యాధారాలను సేకరించి నిందితులను గుర్తించడంలో ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం కామారెడ్డి జిల్లా కు నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. గురువారం రోజునఈ వాహనాన్ని జిల్లా ఎస్పీ యం.రాజేశ్ చంద్ర జిల్లా పోలీసు కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని,




అత్యాధునిక పరికరాల తో రూపోందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని కామారెడ్డి జిల్లా పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి పలు రకాల సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి, డీఎస్పీలు శ్రీనివాస్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్,ఎస్ఐలు, ఎస్ఐలు, , క్లూస్ టీమ్, తదితరులు పాల్గొన్నారు.

## తెరుచుకున్న మసాని చెరువు గేట్లు

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలోని న్యాలికల్ గ్రామములోగల మసాని చెరువు ఆటోమేటిక్ గేట్లు తెరచుకున్నాయి. మసాని చెరువు అలుగు వద్ద అప్పట్లో ఆటోమేటిక్ గేట్లను ఏర్పాటు చేసారు. వరద అధికమై నీరు గేట్లను తాకగానే వాటాంతట అవే తెరచుకుంటాయి.

## జెమ్మి చెట్టు గద్దెకు భూమి పూజ

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ ముదక్ పల్లి లో దసరా వేడుకకు ప్రత్యేకంగా పూజించే జంబి చెట్టుకు గద్దె నిర్మించడానికి ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి భూమి పూజ చేసారు.

## రేషన్ షాపులలో సెప్టెంబర్ 1 నుంచి బియ్యం పంపిణీ

**సూర్య పిట్లం**



రేషన్ షాపులలో సెప్టెంబర్ 1 నుంచి తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్దిదారులకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రాజు నరేందర్ గౌడ్ సూచించారు. ఆయన గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయంలో మాట్లాడుతూ నూతనంగా రేషన్ కార్డులు పొందిన లబ్దిదారులు సైతం సెప్టెంబర్ 1 నుంచి బియ్యం పంపిణీకి అర్హులని ఆయన స్పష్టం చేశారు.

## ప్రజలకు మరింత చేరువగా 108 సేవలు

**సూర్య పిట్లం**



పిట్లం ఆస్పత్రికి చెందిన 108 అంబులెన్స్ వాహనాన్ని బుధవారం పిట్లం మెడికల్ ఆఫీసర్ రోహిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీఎంహెచ్వో ఆదేశాల మేరకు ఆయన ఈ తనిఖీలు నిర్వహించారు. వాహనంలో అందుబాటులో ఉన్న మందులు, వాటి నిర్వహణ, రికార్డులను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు 108 అంబులెన్స్ సేవలు ఎంతో భరోసా ఇస్తాయని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకూడదని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

## శ్రావణ మాసం ఇంటింటా యజ్ఞ కార్యక్రమం

**సూర్య పిట్లం**



మండల కేంద్రం అయిన పిట్లం లో ఆర్యసమాజం ఆధ్వర్యంలో శ్రావణ మాసం ఇంటింటాయజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాగంగా గురువారం ఆర్యసమాజం అధ్యక్షుడు.పజాగెల విజయకుమార్ ఇంట్లో యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యసమాజం ఉపప్రదాన్ అవుసుల శ్రీనివాస్, మంత్రి సన్నపులమదు. శ్రీనివాస్, దత్తు. .శ్రీనివాస్, గంగ సుదాకర్, గంగాదర్, రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## క్రీడా మైదానాన్ని శుభ్రం చేయాలని వినతి

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక క్రీడా మైదానాన్ని శుభ్రం చేసి క్రీడాకారు లకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీజీవీపి ఆధ్వర్యంలో గురువారం స్థానిక గ్రామపం చాయతీ కార్యనిర్వాహణ అధికారి మహేష్ గౌడ్ కు వినతిపత్రం సమర్పి ంచారు. ఈ సందర్భంగా టీజీవిపి మండల అధ్యక్షుడు భరత్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు క్రీడా మైదానంలో పెద్ద ఎత్తున పిచ్చి మొక్కలు గడ్డి మొలచి క్రీడాకారులకు ఇబ్బందులు ఎదురవుతు న్నాయని, వెంటనే క్రీడా ప్రాంగణాన్ని సిబ్బందిచే శుభ్రం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీవీపి సభ్యులు విజయ్, కార్తీక్, రంజిత్, కైఫ్ తదితరులు ఉన్నారు.

## ఇందూరు ప్రైమరీ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**సూర్య బోధన్**

బోధన్ ఇందుర్ ప్రైమరి స్కూల్లో కృష్ణాష్టమి వేడు కలు ఎంతో ఘన ంగా జరిగాయి. విద్యార్థినులు గోపికల వేష ధార ణతో అందరిని ఆకట్టుకున్నారు. కృష్ణుని పాటలకు బాలికలు ప్రాగణంలో చేసిన నృత్యాలు వీక్షించిన తల్లిద ండ్రులు మంత్రముగ్దులయ్యారు. ఇందుర్ ప్రైమరీ స్కూల్ టీచర్లు వేసిన బృందావనం, కృష్ణుని విగ్రహం, కారాగారం ఇతర సెట్టింగులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.. ప్రిన్సిపాల్ సుధారాణి కృష్ణుని ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులకు ఉన్నత విలువలను నేర్పారు. ముఖ్య అతిథిగా ట్రాస్మా జిల్లా అధ్యక్షులు, ఇందుర్ విద్యాసంస్థల అధినేత కొడాలి కిషోర్ విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.

## వేల్పూర్ మండల గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్యవేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలోని గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షుడు గా లగ్గాల నర్సా గౌడ్, ఉపాధ్యక్షుడిగా అబ్బగోని డాక్టర్ ప్రతాప్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పడాల రాజేశ్వర్ గౌడ్, కోశాధికారిగా బొంబాయి నర్సా గౌడ్, రైటర్ గా నాయిని ఆదిత్య గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పల్లె మల్లా గౌడ్, నాయిని దేవేందర్ గౌడ్ తెలిపారు. నూతన అధ్యక్షుడు లగ్గాల నర్సా గౌడ్, మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి గౌడ్ సంఘం అధ్యక్షుడు ఎన్నుకున్నందుకు నూతన కార్యవర్గం తరపున ప్రతి సభ్యుడికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.